ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో బుధవారం ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ మండల ఇన్‌చార్జిమూలె సురేంద్రారెడ్డి మాట్లాడుతూ నవరత్నాల సృష్టికర్త వైఎస్ జగన్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకునేలా భగవంతుడు ఆశీర్వదించాలని వారు ఆకాంక్షించారు. మరో పాతికేళ్ల పాటు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగేలా ప్రజలు దీవించాలని వారు కోరారు. కార్యక్రమంలో షర్ఫుద్దీన్, మహ్మద్ ఆలీ, శ్రీధర్‌రెడ్డి, గఫూర్, చిన్నసేఠ్, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, ఎస్.నాగార్జు నరెడ్డి, దాసరి నారాయణరెడ్డి, పెన్నా రశీద్, హరిప్రసాద్‌రెడ్డి, ఎర్రంరెడ్డి విశ్వ భార్గవ్‌రెడ్డి, దాసరి వెంకట శివారెడ్డి, మహ్మద్‌రఫీ, చాంద్‌బాష, మస్తాన్‌వలి, షాహీద్, ప్రశాంత్, దివాకర్‌రెడ్డి, తురకపల్లె మోహన్, కాంట్రాక్టర్లు రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డితో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మండల కేంద్రమైన మండల వనరుల కేంద్రంలో కడప మండల ఉన్నత పాఠశాలల, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ట్రైనింగ్ నిర్వహించారు. 8వ తరగతి విద్యార్థుల ట్యాబ్‌ల బైజూస్ ఆప్ ఇన్‌స్టాలేషన్, ట్యాగ్గింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ సీఎం జగన్ కానుక అందించారన్నారు. కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో విద్యార్థులకు ఈ ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్న 4,59,564 మంది విద్యార్థులు, 59,176 మంది ఉపాధ్యాయులకు రూ. 78 కోట్ల బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్‌తో రూ.686 కోట్ల విలువైన 5,18,740 శామ్‌సంగ్ ట్యాబ్‌లు ఉచితంగా అందిస్తారన్నారు. ఈ కార్యరమంలో బైజుస్ రాష్ట్ర అబ్జర్వర్ సైదులు, బైజుస్ జిల్లా నోడల్ అధికారి నిత్యానంద రెడ్డి, ఎంఆర్‌సీ కార్యాలయ సిబ్బంది రాజు, పెంచలయ్య, ట్రైనర్‌లు హిఫాజత్, ఖాసీం, సాదిక్ మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జన్మదిన సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన సందర్భంగా బుధవారం కడప నగరంలోని మామిళ్లపల్లె లో ఉన్న పద్మావతి ఓల్డ్ ఏజ్ హోమ్ నందు బుధవారం వైసీపీ నాయకులు బండి రమణ ఆధ్వర్యంలో అన్నదానం బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి హాజరై మాట్లాడుతూ అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తూ యుగపురుషుడుగా ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ చంద్రహాస్ రెడ్డి డాక్టర్ గోపీనాథ్ వైసీపీ నాయకులు శ్రీరాములు శాంసన్ కార్యకర్తలు మహిళా నాయకురాలు మహిళా కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆశ్రమవాసులకు అన్నదానం

విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధి లోని మదర్‌థిరిసా ఆశ్రమంలో బుధవారం ఆశ్రమవా సుల కు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజును పురస్కరిం చుకుని కుమ్మరాంపల్లె మాజీ సర్పంచు రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రామాంజ నేయరెడ్డి వివరించారు. జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నవరత్నాల ను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గంగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కమతం రాజ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ ఉన్నత పాఠశాలలో: వేంపల్లె ఉర్దూ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థినీలకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. సీఎం జగన్ జన్మదినం పురస్కరిం చుకుని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బాబాషరీఫ్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, ప్రధానోపాధ్యాయురాలు ఖాజీ పర్వీన్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, కమిటీ చైర్మన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కమలాపురం : నగర పరిధిలోని సిఎస్ఐ చర్చి ఆవరణంలో ఈ నెల 23న జరిగే భారీ బహిరంగ సభ ప్రాంగణం ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. సభాప్రాంగణం హెలీపాడ్ స్థలాన్ని పార్కింగ్ స్థలాలను ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవి రెడ్డి పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించిన రెవెన్యూ అధికారులతో పోలీసు అధికారులతో వివరాలు తెలుసుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలివస్తారని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సభా ప్రాంగణం ఉండాలని అధికారులకు సూచించిన తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి దాదాపు రూ.902 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఒక ఆదర్శ ఇండస్ట్రియల్ కారిడార్‌గా సీఎం తీర్చిదిద్దనున్నారన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం జగన్ బహిరంగ సభకు ప్రజలు తండోపతండాలుగా వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని స్థానిక ఆర్టిసి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గంగా సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, డీవైఎఫ్ఐ కార్యదర్శి శివకుమార్, ఏఐఎస్‌పి రాష్ట్ర నాయకులు భారత్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ నాయక్‌లు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని సీఎం జగన్ అడిగితే నిరుద్యోగులు ఓటేసి గెలిపించారు. ఇప్పుడు నిరుద్యోగులకు కూడా నాలుగు సంవత్సరాల నుండి నోటిఫికేషన్ లేకపోవడం తో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచాలని అలాగే భారీగా సిలబస్ ఉన్నందువల్ల పరీక్ష గడువు మూడు నెలలు పెంచాలని కనీసం ముఖ్యమంత్రి జన్మదిన రోజు అయినా సరే నిరుద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించి నిరుద్యోగులకు కూడా ఛాన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కడప జిల్లా పర్యటనలో అయిన ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు షాకీర్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు శివ, కార్యదర్శి సుబ్బారాయుడు, డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్, ఇన్సాఫ్ నగర అధ్యక్షులు మైనుద్దిన పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి గారూ.. బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టండి: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన సందర్భంగా కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు జిల్లాలోని కొన్ని సమస్యలు వారి దృష్టికి తెచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కమలాపురం బ్రిడ్జి పడిపోయి చాలా రోజులు అవుతున్నదని, కేవలం అప్రోచ్ రోడ్డు నిర్మించి చేతులు దులుపుకున్నారని, బ్రిడ్జి నిర్మాణము త్వరగా చేయాలని, లేకుంటే ఆ ప్రాంతం గుండా ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. జమ్మలమడుగు - ముద్దనూరు బ్రిడ్జి కూడా పడిపోయిం దని, అక్కడ కూడా అప్రోచ్ రోడ్డు వేసి, అది కూడా కొట్టుకుపోవడంతో ఆ ప్రాంతంలో ప్రయాణాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కడప - బెంగుళూరు రైలు మార్గాన్ని మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి సత్వరం పూర్తి చేయాలన్నారు. ఈ విషయమై ఇటీవల రైల్వే జీఎంను కలవగా , రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదని చెప్పారన్నా రు. కడప ఉక్కు ఫ్యాక్టరీ కి నిధులు కేటాయించాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు. కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ హబ్బులో ఉత్పత్తులు వెంటనే ప్రారంభించి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అనేక సమస్యలు మీకు స్వాగతం పలుకుతున్నాయన్నారు. జిల్లాలోని సమస్యలపై వెంటనే దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందే: బీటెక్ రవి

విశాలాంధ్ర-వేంపల్లె: అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందేనని టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్ర మంలో భాగంగా కడప పార్లమెంట్ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో వేంపల్లి మండలం గిడ్డంగి వారి పల్లి గ్రామంలో బుధవారం "ఇదేం ఖర్మ" మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వేంపల్లి మండల ఇంచార్జి రామమునిరెడ్డి, వేంపల్లి నాయకులు కార్యకర్తలు గిడ్డంగివారిపల్లి టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త సీఎం జగన్

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : భారతదేశంలోనే ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు సృష్టించి దేశానికే ఆదర్శం మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర హౌసింగ్‌బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఆయన 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఏకశిల హోటల్‌లో వైసీపీ అభిమానుల మధ్య ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ పాదయాత్రలో భాగంగా ఆయన చెప్పిన హామీలన్నీ నూటికి నూరుపాళ్లు అమలు చేసి అందరి మన్ననలు పొంది ప్రజాభిమానాన్ని సంపాదించారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మన కడప జిల్లా వాసి కావడం ఆనందదాయకమన్నారు. అనంతరం సిద్దవటం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రతిఒక అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందేలా వాలంటీర్ల వ్యవస్థను సృష్టించి వారి ఇళ్ల వద్దకే చేరేలా చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు ముమ్మడి శ్రీధర్‌రెడ్డి, గంగపేరూరు సర్పంచ్ ప్రతినిధి కూండ్ల ఓబుల్‌రెడ్డి, కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ, గొల్లపల్లె సర్పంచ్ దున్నూతల లక్ష్మీనారాయణరెడ్డి, సాలాబాద్ లంకా రామిరెడ్డి, పందేటి నాగార్జున రాజు, పాలెం రవిరెడ్డి, మీసేవ సుబ్బారెడ్డి, గద్దం మల్‌రెడ్డి, గంగపేరూరు మనోహర్‌రెడ్డి, గంగపేరూరు సుబ్బారెడ్డి, భారతి సిమెంట్ డీలర్ పాండు రంగారెడ్డి, అబ్బిరెడ్డి, రవికుమార్ రాజు, చంద్రశేఖర్‌రాజు, సాంబశివారెడ్డి, సాలాబాద్ వైస్ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, సాలాబాద్ సర్పంచ్ ప్రతినిధి అబ్బులు, ఇమ్రాన్, పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీ యందు సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ఆహ్లాదకరమైన ఉద్యాన వనాన్ని శాసనమండలి సభ్యులు డిసి గోవిందరెడ్డి, రాష్ట్ర ఆహార భద్రత చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అభిమానుల కోలాహలాల మధ్య కేక్ కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వాలంటీర్లకు, పారిశుధ్య కార్మికులకు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు చిత్తా థామస్ రెడ్డి,డాక్టర్ గీత ఏరువా సహకారంతో 300 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శారదమ్మ, ఈశ్వరమ్మ, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల వైస్ ఎంపీపీలు సి.భాష, చెన్ను రాజశేఖర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి, సర్పంచులు రమణారెడ్డి, రఘునాథ్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ అల్లా, చిత్తా గిరి ప్రణీత్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, చపాటి నారాయణరెడ్డి, ఎంపిటిసిలు కల్వకురి రమణా, ఇసాక్, ముత్తుజ, నాయుడు, ఎంపీడీవో, ఎమ్మార్వో పాల్గొన్నారు.

విప్లవకారుడు పెరియార్ : సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : సమాజంలోని కులమత లింగ వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా సాంఘిక సమానత్వం ఆర్థిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన సాంఘిక విప్లవకారుడు పెరియార్ ఇవి రామస్వామి అని సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర అన్నారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో పెరియార్ రామస్వామి వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట రామస్వామి తమిళనాడులోని ఈరోడ్ పట్టణంలో 1879 సెప్టెంబర్ 17న జన్మించారు. ఇవి రామస్వామి చిన్నప్పటినుండి ఎవరు ఏమి చెప్పినా వెర్రిగా వినేవాడు కాదు ఎందుకు, ఏమి, ఎలా అని అడగటం అలవాటు అన్నారు. పెద్దగా చదువుకోనప్పటికీ మత గ్రంథాలను నిశితంగా పరిశీలించి హేతువాద దృక్పథాన్ని అలవర్చుకున్నాడన్నారు. ఒకవైపు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుంటే మరోవైపు సాంకేతికతను ఉపయోగ పెట్టుకొని అదే స్థాయిలో మూఢనమ్మకాలు పెంచి పోషించే వారి సంఖ్య పెరుగుతున్నది. ఈ మూఢ నమ్మకాలతో మనషుల ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు అనేకమన్నారు. పెరియార్ వర్ధంతి సందర్భంగా మూఢనమ్మకాలు శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై ఈ నెల 23, 24న డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి దస్తగిరి, ద్రావిడ సురేష్ , నాయకులు ప్రదీప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వలరాజు, కే శివశంకర్, మైనుద్దిన్ పాల్గొన్నారు.

ఆడపడుచులకు ఒడి బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన సంధర్భంగా ఆడపడుచులకు చీర, ఒడిబియ్యం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, రాచమల్లు రమాదేవిల చేతులమీదుగా అందచేశారు. స్థానిక శ్రీదేవి ఫంక్షన్ హాలులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 50వ జన్మదినం సంధర్భంగా ఆడపడుచులకు ఒడి బియ్యం, చీర పంపిణి అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సంధర్భంగా ఆడపడుచులకు ఒడి బియ్యం, చీర సారె పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. గత ఏడాది హెల్త్ డిపార్ట్‌మెంట్, పోలీసుశాఖ, సచివాలయంలోని ఆడపడుచులకు, ఆశా వర్కర్లకు దాదాపు 1000మందికి ఒడి బియ్యం పంపిణి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి, కౌన్సిలర్లు ద్వార్శల భారతి, గుర్రం లావణ్య, రాగులశాంతి, గరిశపాటి లక్ష్మీదేవి, మోపూర రేవతి, చింతకుంట సరితాదేవి, మీగడ దీప్తి, రావులకోళ్ల అరుణ, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల్ల ఝాన్సీరాణి, జింకా విజయలక్ష్మి, కోనేటి సునంద, పద్మావతి, డా.రసపుత్ర రజనీ, ఎంపీపీ శేఖర్‌యాదవ్, పోరెడ్డి నరసిహారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇర్ఫాన్‌బాష, కమాల్‌బాష, మల్లికార్జున, కల్లూరు నాగేంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, గోపియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సంధర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక శ్రీదేవి కళ్యాణ మండపం పక్కన ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో వైకాపా నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారని దాదాపు 300మంది రక్తదానం చేసినట్లు తెలిపారు.

దేశానికే ఆదర్శం సీఎం జగన్: ఎంపీపీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడం లో దేశానికే ఆదర్శమని ఇలాంటి సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారంటే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని ఒంటిమిట్ట మండల ఎంపీపీ గడ్డం జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన 50వ జన్మదినం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి 50వ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నాయకుల మధ్య ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున అభిమానుల కోలాహలం మధ్య అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దళారుల వ్యవస్థను నిర్మూలించి ఏ పార్టీ అయిన అర్హులకు పథకాలు అందేలా సచివాలయ వ్యవస్థ సృష్టించి ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పిన వాగ్దానాలే కాకుండా అడగని వాగ్దానాలు కూడా అమలు చేసి దేశానికే ఆదర్శమని పేదలను ఆదుకునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత, మాధవరం సర్పంచ్ పన్నీరు చంద్ర, గజ్జెల శ్రీనివాసులురెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, బొడ్డే రమణ, చాపల రమణ, సాంబశివారెడ్డి, సాలాబాద్ బుజ్జి, రాచపల్లె సర్పంచ్ ప్రతినిధి కడప బాష, జైసీపీ సుబ్బారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, దప్పేపల్లె గజ్జెల వెంకటసుబ్బారెడ్డి, చెంచుగారిపల్లె చంద్ర సుధాకర్‌రెడ్డి, బందారుపల్లె సుబ్బారెడ్డి, రాచపల్లె రాజు, నాగార్జున, మాధవరం రోశయ్య, పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఫుడ్ కమి షన్ పేరు చెప్పి అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఒక గుర్తు తెలియని వ్యక్తి హోటల్ యజమాన్యాలను ఫుడ్ కమిషన్ పేరు చెప్పుకొని డబ్బులు వసూలు చేస్తున్నారని హోటల్ యజమానులు ద్వారా తమ దృష్టికి రాగా వారి వివరాలు సేకరించి కడప జిల్లా ఎస్పీకి సమాచారం ఇచ్చి పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు వెంటనే స్పందించి అతివేగంగా ఫుడ్ కమిషన్ పేరుతో అక్రమ వసూలు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నారు. అవినీతిని ప్రోత్సహించే దుశ్చర్య కార్యక్రమాలను చేపట్టే వారిని ఉపేక్షించేది లేదని ఇలాంటి సంఘటనలు ప్రజల దృష్టికి వస్తే తమకు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర కమలాపురం : స్థానిక అనాథ క్షేత్రాలయంలో జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం విందు ఏర్పాటు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి తనయుడు చింతకొమ్మదిన్నె జడ్పిటిసి సభ్యుడు నరేన్ రామాంజులరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నరేన్ రామానుజన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను అనాథ బాలలతో జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి. రాష్ట్ర ఆర్టికల్చర్ సభ్యుడు ప్రసాద్ రెడ్డి, డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ ఎంవి సుబ్బారెడ్డి, నగర వైస్ చైర్మన్ మారు జోళ్ల శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ సాదిక్ (నారద బ్రదర్స్), ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గంగవరం రామ సుబ్బారెడ్డి, నగర కోఆపరేటివ్ సభ్యులు అన్వర్ భాష, సురేష్ బాబు, రెడ్డి కరీం, వార్డు కౌన్సిలర్ నిఖిల్ రెడ్డి, ముని రెడ్డి, నాయకులు ఆర్వీఎస్ఆర్ గుండం రెడ్డి మార్కెట్ యార్డ్ సభ్యుడు మర్రి సుబ్బన్న జావిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటంలో : మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ పంచా యతీ లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు వేడుకలు మండల నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. జన్మదిన కార్యక్రమం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠ రెడ్డి, వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులు మాజీ మార్కె ట్ కమిటి ఛైర్మన్ జవహర్ భాష,ఏకుల రాజేశ్వరీ రెడ్డి, కో అప్షన్ సభ్యులు నూర్ బాషా జ్యోతి సుబ్బా రెడ్డి, రావుల సుబ్బా రెడ్డి, ప్రతాప్ నాయుడు, నాగం నరసింహ రెడ్డి, మాజీ సర్పంచ్ కెవి సుబ్బ య్య,ఆలం గోపాలస్వామి, మండల యువనాయకుడు ఆలం చైతన్య, నేకనా పురం ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి,రాజశేఖర్ మండల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠంలో: మండల పరిధిలోని స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను స్థానిక 5రోడ్ల కూడలి నందు కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో మఠం ఎంపీపీ వీరనారా యణ రెడ్డి, జడ్పీటీసీ రామ గోవిందరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. అనంతరం లింగలదిన్నె పల్లె హైవే రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, సర్పంచ్ రామయ్య, లక్ష్మీదేవి, పెద్దఎత్తున పార్టీ నాయకులు గోడ్లవీటి సుబ్రమణ్యంతో పాటు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కాశినాయనలో: మండలం అమగంపల్లి సమీపంలోని బాలమ్మ వృద్ధాశ్రమం లో కాశినా యన మండ ల వైస్సార్సీపి కన్వీనర్ విశ్వనాథ రెడ్డి, జడ్పీటీసీ సత్య నారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ముఖం లో చిరునవ్వు లు చూడాలనే గొప్ప ఆశయం తో ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అభివృద్ధి చేస్తున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో అంద రూ ఆదరించి మరో సారి ముఖ్యమంత్రి గా చేసుకుందా మన్నారు.ఆయన నిండు నూరేళ్ళ జీవించాలని కోరారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి,అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సురేష్,ప్రభాకర్ రెడ్డి,రఘురామిరెడ్డి, సర్పంచ్ లు,ఎంపిటిసిలు,విచారణ గురువు దేవరాజు,ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్ తెరేసమ్మ,వైస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

మైలవరంలో: రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దన్నవాడ గ్రామంలో జగన్ చిత్రపటానికి పా లాభిషేకం చేసి కేక్ కత్తిరించారు. ఈ సందర్భంగా మండల వైకాపా కన్వీనర్ మహేశ్వర రెడ్డి, యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రామాంజినేయులు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రము మొదటి స్థానంలో ఉందని తెలిపారు. జగన్ వల్లే సాధ్యపడిందని నవరత్నాలు పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాబట్టి ప్రజలు మళ్ళీ వైకాపా కే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో వినయ్ కుమార్, యర్రబోలు శివ భాస్కర్ రెడ్డి,, బాల హుస్సేన్ రెడ్డి,హరి యాదవ్, సురేష్ రెడ్డి, శివరామి రెడ్డి భారీ సంఖ్యలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION KADAPA

'ap' e-procurement Tender Notice

"ap'e-procurement Tender Notice. 4521, 4525,4626,4696,4697,4698,4722, 4722,4746,4762,4782,4787,4790,4791,4792,4810 to 4818/GGMP/ 15THFCG/ GF/SAC/ATO/MCK dt: 08.12.2022

S. No.	Name of the Grant	No. of Works	Ecv. Rs. in lakhs
01	15TH FCG	4	54.23
02	GGMP	8	38.49
03	GF	10	72.62
04	SAC (Toilets)	1	7.66
	TOTAL: -	23	173.00

	GF	15th FCG, GGMP,GF,SAC
05. Bid Document Download Start Date	: 22.12.2022 @10.30 A.M	22.12.2022 @ 10.30 AM
06. Bid Submission Closing Date & Time	: 05.01.2022 @ 3.30 P.M.	29.12.2022 @ 3.30 PM
07. Technical Bid Opening Date	: 05.01 .2022 @ 4.00 P.M.	29.12.2022 @ 4.00 PM

Further details can be seen at 'e' Procurement market place in www.apeprocurement.gov.in officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P.

Commissioner
Municipal Corporation, Kadapa

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



నేను వైసీపీలోనే ఉన్నా..వారేమీ నన్ను తీసేయలేదు

వైఎస్ కుమారుడు ఇంత అవినీతిపరుడని అనుకోలేదు: మాజీ మంత్రి డీఎల్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నేను వైసీపీలోనే ఉన్నానని వారేమీ నన్ను తీసేయలేదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడు ఇంత అవినీతిపరుడని అనుకోలేదని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన మొదటిరోజు నుంచే అవినీతి మొదలుపెట్టారన్నారు. ఆ పార్టీలో నేను ఉన్నానంటే నాకే అసహ్యంగా ఉందన్నారు. ఈ సారి వైసీపీకి సింగిల్ డిజిట్ వస్తే గొప్పేనని ఎద్దేవా చేశారు. గుర్తింపు పొందిన పార్టీ తరపున పోటీ చేద్దామనుకుంటున్నానన్నారు. అలాగే రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు తప్ప మరో నేత కాపాడలేరన్నారు. పవన్ కల్యాణ్ నిజాయితీని ప్రశ్నించలేం అన్నారు. రాష్ట్రం కోసం వారిద్దరూ కలిసి పోటీ చేస్తారని ఆశిస్తున్నామన్నారు. జనవరి 3 నుంచి వివేకా కేసులో మలుపులు తిరగనున్నాయని, వివేకా కేసులో ఎర్ర గంగిరెడ్డే కీలక వ్యక్తి అని సీబీఐ గుర్తించిందన్నారు. జనవరి 3న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ పిటిషన్‌పై వాదనలు ఉన్నాయని, సుప్రీం తీర్పు తర్వాత వివేకా కేసులో జిల్లాలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయని చాలామంది మెడకు ఉచ్చు బిగిసే అవకాశం ఉందన్నారు. వివేకా కేసులో ఒంటరిగా పోరాడుతున్న సునీత ధైర్యాన్ని మెచ్చుకోవచ్చని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు.

దుప్పట్లు బియ్యం పంపిణీ ఎన్నారై నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 50వ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని నూర్జహాన్ ఫంక్షన్ హాల్ నందు ఎన్నారై బీహెచ్ ఇలియాస్ వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి అంజద్‌భాషా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలుగా ఉన్నారంటే సీఎం జగన్ అందుకు నిదర్శనం అన్నారు. కష్టం విలువ తెలిసిన కార్మికుడు ప్రజల నాడి పట్టిన పాదయాత్రికుడు చీకట్లో చిరుదివ్వెల దారి చూపిన బాటసారి చిరునవ్వుల సూర్యుడు నిండు నూరేళ్లు వర్ధిల్లాలి సీఎం జగనన్న అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ఎన్నారై గ్రూప్ తరపున సామాజిక కార్యకర్త కూతురు పెళ్లికి 30,000 అందజేశారు పుమీర్ జ్యువెలర్స్ అధినేత అల్లా బకాష్ 200 దుప్పట్లు వితరణ అందజేశారు. కువైట్ కన్వీనర్ ఉమ్మడి బాల్ రెడ్డి తరపున నాలుగు బస్తాల బియ్యం అనాధ వికలాంగుల సేవా కేంద్రంకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు గయాజ్, తూరబ్, ఉస్మాన్, బాబు బై, అక్రమ్, ఈ కార్యక్రమానికి సహకరించిన వారు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

యాగంటిలో భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: కర్నూలు జిల్లా బనగానిపల్లె నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటిలో వచ్చే ఏడాది జనవరి 4నుంచి10వ తేదీ వరకు భాగవత సప్తాహం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీనియర్ పాత్రికేయు లు వై బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆ మేరకు భక్తాదులతో పాటు గండిక్షేత్రం ఈవో ముకుందరెడ్డికి ఆహ్వానం అందజేశామన్నారు. భక్తులు ఈ కార్యక్రమానికి విచ్చేసి స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కనకయ్యస్వామి పాల్గొన్నారు.

నవరత్నాల సృష్టికర్త సీఎం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే నవరత్నాలను ప్రవేశపెట్టి పేదలకు లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని పురపాలిక 12వ వార్డు ఇన్‌చార్జి యూసఫ్ పేర్కొన్నారు. బుధవారం సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వార్డు ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూసఫ్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లా సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి విజయ కుమార్ ఆధ్వర్యంలో బేడ బుడగ జంగం కాలనీలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎవ్వరు గుర్తించని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 32 కులాలను గుర్తించి ప్రత్యేకంగా ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిని పరిగణలోకి తీసుకోని వారికి సహాయసహకారాలు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందే విధంగా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశం చేయడం మన అదృష్టం అని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటికి విద్యుత్‌ను 100యూనిట్లు సబ్సిడి ఇచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ బుగడ జంగం సభ్యులు కొండయ్య, యానాది చెన్నయ్య, దొమ్మర నాగసుబబ్బయ్య, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ స్థలాన్ని గుర్తించండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రభుత్వ ఆర్అండ్‌బీ స్థలాన్ని గుర్తించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కొత్తూరు గ్రామస్థులు ఆరోపించారు. బ్రహ్మంసాగర్‌కు వెళ్లే రూట్‌లోని అమ్మవారి శాల సమీపంలో కొంత ఆర్అండ్‌బీ స్థలం టౌన్ లోని ఆర్అండ్‌బీ స్థలాన్ని గుర్తించుకోవాలని అధికారులకు గ్రామస్థులు తెలిపారు. గతంలో కొంత ఆర్అండ్‌బీ స్థలాన్ని కొంతమంది ఆక్రమిస్తున్నారని ఇది ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. ఇప్పటికే ఆ విశయం కోర్టులో జరుగుతున్న అధికారులు మాత్రం ఆర్అండ్‌బీ స్థలాన్ని గతంలో గుర్తించి కొంత కన్‌స్ట్రషన్‌ను నిలిపివేయడంతో తిరిగి బుధవారం అధికారులతో కలిసి మండల డిప్యూటీ తహసీల్దార్, సర్వేయర్, ఆర్అండ్‌బీ అధకారులు ప్రభుత్వ స్థలాలను 4441బి, 2బి, 3బి స్థలాలలో గుర్తించాలని అన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి: కలెక్టరు విజయరామరాజు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 23, 24, 25 తేదీలలో మూడు రోజుల పాటు జిల్లాలో చేపట్టిన పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై..జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ కె.కె.ఎన్. అన్బురాజన్, జేసీ సీ.ఎం.సాయికాంత్ వర్మ, పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డిలు పులివెందుల పట్టణంలో పర్యటించనున్న పలు ప్రాంతాలను వారు పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ. .ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 23 న కమలాపురం, ఇడుపులపాయ, 24, 25 రెండు రోజులు పులివెందులలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. విధులు కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ కె.కె.ఎన్. అన్బు రాజన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావ్వివక కట్టుదిట్టమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న పులివెం దుల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం వుందని ఎటు నుంచి రావాలో, ఎటు నుంచి వెళ్లాలో గట్టి బందో బస్తు ఏర్పాటు చేయాలని, సీఎస్ఐ చర్చి లో రాష్ట్ర ముఖ్యమంత్రి కూర్చునే ప్రదేశం, వారి కుటుంబ సభ్యులు కూర్చునే ప్రదేశం లో ముందస్తుగా భద్రతా చర్యలు తీసుకోవాలని, చర్చి లోనికి ఎంత మందిని అనుమతిస్తున్నారని తదితర విషయాలపై అధికారులు అప్రమత్తంగా వుండి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు, జిల్లా ఎస్పీ కె.కె.ఎన్. అన్బు రాజన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, ఇంటెలిజెన్స్ డిఎస్ పి రాజా రెడ్డి, జమ్మలమడుగు, ఆర్డీవో వెంకటేశ్వర్లు, డ్వామా పీడి యాదుభూషన్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి జయ ప్రకేశ్, ఐ సీడీఎస్ పిడి ఏం. ఎన్. రాణి తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి సీఎం జగన్: జడ్పీటీసీ బాలయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని పేద వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాల ను ప్రవేశపెట్టి నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేస్తూ ఆర్థిక పరిపుష్టిని అందిస్తున్నారని తద్వారా లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు అయిందని ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య అభిప్రాయపడ్డారు. బుధవారం బాలయ్య ఆధ్వర్యంలో సీఎం జగన్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇక్కడి రైల్వేగేటు సమీపంలో గల కరుణ నిరాశ్రయుల ఆశ్రమంలో అభాగ్యుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగాపనిచేస్తున్న ముఖ్యమంత్రిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలోని పింఛన్‌దారులకు ప్రతినెల క్రమం తప్పకుండా 1వ తేదీన తలుపుతట్టి పింఛన్ మొత్తాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు.అలాగే రేషన్ బియ్యం సైతం ఇళ్ల వద్దకు చేరుస్తున్న ఖ్యాతి కూడా ఆయన సొంతం చేసుకున్నారని ఉద్ఘాటించారు. అనంతరం బాలయ్య ఇక్కడి అభాగ్యులకు దుప్పట్లు, టవాల్స్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దనపాడు సర్పంచ్ మార్తల సాంబశివారెడ్డి, తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎస్.పుల్లారెడ్డితో పాటు వైసీపీ నాయకులు సత్తార్, ఆశ్రమ పర్యవేక్షకురాలు ఎలిజబెత్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైవీయూ రిజిస్ట్రార్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : యోగివేమన విశ్వ విద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా నియమి తులైన ఆచార్య వెంకటసుబ్బయ్యని అల్ హబీబా మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ లయన్ పఠాన్ అక్బర్‌ఖాన్ ఘనంగా సన్మానించారు. బుధవారం రిజిస్ట్రార్ ఆఫీస్ నందు ఆచార్య వెంకటసుబ్బయ్యని కలిసి దుశ్శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అల్ హబీబా డిగ్రీ కళాశాల సంస్కృత అధ్యాపకులు ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ మాడుగుల శివశ్రీ శర్మ వేద మంత్రాలతో శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా అక్బర్‌ఖాన్ మాట్లాడుతూ ఆచార్య వెంకటసుబ్బయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని రిజిస్ట్రార్‌గా వైవీయూను సర్వతోముఖాభివృద్ధి దిశలో పయనింప చేయడానికి అహర్నిశలు కృషి చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. కడు సౌమ్యుడు మృదుస్వభావి కార్యదీక్షాపరుడైన వెంకటసుబ్బయ్య వైవీయూకు రిజిస్ట్రార్‌గా రావడం అభినందనీయం అన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం నగరంలోని నిర్మల కాన్వెంట్‌లోని సెయింట్ జాన్స్ ప్యారిస్ ఆవరణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత పెనుబాల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి 200 మందికి పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా ఆర్టీసీ చైర్మన్ దుర్గాయపల్లె మల్లికార్జున్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు అహ్మద్ భాషా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్ష పాలన ఒక జగన్మోహన్ రెడ్డి వల్లనే సాధ్యమని అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం పెనుబాల విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్ దేవ సహాయం, శ్రీనివాసులు రెడ్డి, సాయి మహేష్, పెనుబాల మౌనిక, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

సీఎం కృషితోనే సంక్షేమ పథకాలు సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రములో ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి కృషి తోనే దేశంలో ఎక్కడ లేనన్ని సంక్షేమ పథకాలు మన రాష్ట్రములో అమలు అవుతున్నాయని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి లు అన్నారు. బుధవారం సాయంత్రం చరిత బిల్డర్స్ అధినేత చెన్నకేశవ రెడ్డి నివాసంలో మాట్లాడారు. ఎంపిపి దంపతులు మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్ జన్మదిన సందర్భంగా సీఎం మాట తప్పని మడిమ తిప్పని వ్యక్తిత్వం అని ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలు పథకం ద్వారా అర్హులైన పేదలకు అందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అందరికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాంధ్రప్రదేశ్‌గా ఆంధ్రప్రదేశ్: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ నేరాంధ్రప్రదేశ్‌గా మారిందని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. వేంపల్లెలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల పాలనను మించి జగన్ పాలన తలపిస్తోందన్నారు. నేరాల రేటు (లక్ష జనాభాకు ఏడాదిలో జరిగే నేలల సంఖ్య) 2018 లో ఏపీలో 278 కాగా 2020లో 453 కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో రౌడీల పాలన, రాక్షస పాలన సాగుతోంది. ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ లేదని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టిని సారించాలని, రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు . మీడియా సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్. టీ. సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ , చెన్నకేశవ, ఉత్తన్న మరియు సత్తార్ , బద్రి,రాఘవయ్య తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్ 50వ పుట్టినరోజును పురస్కరించు కుని ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లపురెడ్డిపల్లెలో: పులివెందుల పట్టణం నల్లపురెడ్డిపల్లె గ్రామంలో ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభు త్వాసుపత్రిలో రోగు లకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. కాంట్రాక్టరు పాపయ్య యాదవ్, వైసీపీ నాయకుడు శేఖర్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామమల్లేశ్వర్‌రెడ్డి, గంగయ్య , ప్రసాద్, ముని, ఉమారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, స్వచ్ఛ కార్మికులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నిక

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దీపం లక్ష్మీదేవి, వైస్ చైర్మన్‌గా ముమ్మడి శ్రీధర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. సిద్ధ వటం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి టి.సుజాత అధ్యక్షతన పాలకవర్గం చైర్ పర్సన్ గా దీపం లక్ష్మీదేవి, వైస్ చైర్మన్గా శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్లుగా భాస్కర్ రెడ్డి, సుభద్రమ్మ, నారపు రెడ్డి యానాదిరెడ్డి,కౌసల్య, ప్రసాద్, అనసూయమ్మ, ధనలక్ష్మి, కృష్ణయ్య, షేక్ బాబ్జి, సావిత్రమ్మ, నరసింహులు, లక్ష్మమ్మ , నాగం మురళీ మోహన్ రెడ్డి, డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. నూతన చైర్పర్సన్ దీపం లక్ష్మీదేవి పాలకవర్గానికి శాలువాతో సత్కరించి పూలమాలలు వేశారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమ ర్నాథ్ రెడ్డి, మండల ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి వీరి సహకారంతో పదవిని కట్ట బెట్టినందుకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. సిద్ధవటం ఒంటిమిట్ట, వైఎస్ఆర్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంల్లో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య, సుబ్బారామి రెడ్డి, ప్రదీప్ మరికొందరు పాల్గొన్నారు.

త్వరలో పునరావాసా ప్యాకేజీ అందచేస్తాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొండాపురం: గండికోట ముంపు నిర్వాసితు లకు త్వరలో పునరావాసా ప్యాకేజీ అందచేస్తామని జమ్మల మడుగు ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గండ్లూరు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వాలంటీర్‌లు, సచివాలయం సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్వాసితులకు ప్రభుత్వ భూములు కేటాయించాలని ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ ప్రాంతంలో ఒక పరిశ్రమ ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్, కొండాపురం ఎస్ఐ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వరి, గంగ్లూరు నారాయణ రెడ్డి, బాలనాగిరెడ్డి, ఓబన్నపేట ప్రతాప్‌రెడ్డి, రాజారెడ్డి, పెద్దిరెడ్డి, లింగేశ్వర రెడ్డి, జగదీష్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం ముఖ్య మంత్రి జగన్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. స్థానిక వైఎస్సార్ ఆడిటోరియంలో మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో పాటు పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, సేవా సమితి అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

చక్రాయపేటలో: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదినం వేడుకలు వైసీపీ నేత కుర్రాకుల వెంకటేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారి గోత్ర నామాలతో క్షేత్రములోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలియజేశారు.

సింహాద్రిపురంలో: సింహాద్రిపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50 జన్మదినం పురస్కరించుకుని బుధవారం సేవ కార్యక్రమాలు నిర్వహించార. స్థానిక బస్టాండ్, గురిజాల టర్నింగ్, కుమ్మరాంపల్లి కాలనీలల్లో దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకి పూలమాలతో నివాళులు అర్పించారు. ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకి పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. అనంతరం సింహాద్రిపురం మార్కెట్ యార్డ్స్ లో 100మంది అక్కచెల్లెమ్మలకు (పేదలు) చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు వి. రాజగోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్- చైర్మన్ జి. నాగేశ్వర రెడ్డి, జాఫర్, మధు, శేఖర్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ సురేష్, విజయ్, శ్రీను, కుమార్, మైనారిటీ నాయకులు బషీర్, ఖాదర్ వల్లి, మహమ్మద్, షబ్బీర్, మహబూబ్ షరీఫ్, గౌస్, సురేష్, భాస్కర్, గంగాధర్, గోపి, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాలలో: లింగాల మండలం రామన్నూతలపల్లె గ్రామంలో బుధవారం సీఎం జగన్ 50వ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, కడప వైసీపీ పార్లమెంటరీ వింగ్ సెక్రటరీ జగన్మోహన్‌రెడ్డి, సర్పంచు లక్ష్మిరజనీల అధ్వర్యంలో ఈ వేడుకలను పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. విద్యార్థులకు విద్యా సామాగ్రిని వారు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు పరవ ానందరెడ్డి, ఉపాధ్యాయురాలు శకుంతల, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగుల కార్యాలయంలో: స్థానిక వికలాంగుల కార్యాలయంలో బుధవారం వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని బలిజసంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వెంకటసుబ్బయ్య, బలిజ సంఘం నాయకులు సోఫాల వీరా, సంఘ ఉపాధ్యక్షులు కొంగనపల్లి రవి, అమ్మ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు, పూల రమేష్, సాగర్ బాబుఅంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, బలిజ సంఘం కార్యవర్గ సభ్యులు ధరిమిశెట్టి బాబు, చాగలేటి శేషు, శివయ్య , ఏకాశి మహేష్, రోటరీ కౌన్సిలర్ గాజుల నక్కా విజయ్ కుమార్, మాజీ సైనికోద్యోగి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 50వ పుట్టిన రోజు వేడుకలను చెన్నూరులో ఘనంగా నిర్వహించారు.

ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ అధ్యక్షతన సామాజిక ఆరోగ్య కేంద్రంలో మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డితో కలిసి హాస్పిటల్ సిబ్బందిచేత రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే చెన్నూరు బస్టాండు కూడలిలో పెదబల్లె గణేష్‌రెడ్డి వారి కుమారుడు ప్రదీప్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సొంటం నారాయణరెడ్డి, ఎంపీటీసీ జుంపా నాగిరెడ్డి, యువ నాయకులు టీఎన్ చంద్రారెడ్డి, సాదిక్, డాక్టర్ సతీష్, డాక్టర్ షఫీ, కోఆప్షన్ మెంబర్ వారీష్, చెన్నూరు ఉప సర్పంచ్ జువాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలాపురంలో: మండల పరిధిలోని పెద్దపల్లి సచివాలయంలోని సర్పంచ్ నామాల. ఓ రవీంద్రనాథ్ రెడ్డి చిన్న మధు పంచాయతీ కార్యదర్శి సువర్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిబ్బందికి పంచిపెట్టారు. అంతకుముందే ఓ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో రాష్ట్ర ప్రజలకు నవరత్నాలు పేరుతో ప్రతి పేద ప్రజలకు ఒక కొడుకులా ఒక అన్నలాగా ఒక మనవడిలాగా పేదలకు చేరువయ్యారన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ప్రతి బుల్లెట్టు ఒక లక్ష్యంగా పడేలా శిక్షణ పొందాలి:ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పోలీసులు విధి నిర్వహణలో ప్రతి బుల్లెట్టు ఒక లక్ష్యంగా పడేలా శిక్షణ పొందాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో భాగంగా బుధవారం నుండి పునఃశ్చరణ తరగతులు ప్రారంభమయ్యాయి. ముందుగా ఫైరింగ్ సాధన కోసం ఉపయోగించే ఆయుధాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని ఫైరింగ్ లో అనుమానాలు వుంటే వాటిని నివృత్తి చేసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

మిట్స్ సైబర్ సెక్యూరిటీ అవగాహన

విశాలాంధ్ర-కురబలకోట: అంగళ్ళు లోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసినారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగము వారు విద్యార్థులకు ఈ అవగహన సదస్సును ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి కె.జి వేళ్ళ వికాస్, డైరెక్టర్ విడఉగన్ ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం అంతటా సైబర్ నేరాలు రోజు రోజు కు పెరిగిపోతూ ఉన్నాయి. సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ వాటికి ఎన్ని పరిస్కారాలు చేసిన కొత్త క్రైమ్ లు నమోదవుతూ ఉన్నాయి. విద్యార్థులు నూతన పరిశోధనలు చేసి సైబర్ క్రైమ్ ను తగ్గించాలని ఆయన అన్నారు. కంప్యూటర్ను సాధనంగా లేదా తదుపరి నేరాలకు పాల్పడే మార్గంగా ఉపయోగించే అన్ని రకాల నేరపూరిత చర్యలు సైబర్ నేరాల కిందకు వస్తాయి అని, కంప్యూటర్ ద్వారా మోసాలకు పాల్పడటం లేదా టెక్నాలజీని ఉపయోగించి కంప్యూటర్లపై దాడి చేయడం ఈ రెండూ చట్టవిరుద్ధమైన చర్యలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం, కోఆర్డినేటర్ విశ్వనాథ్, ఎస్. కలైవాణి తదితరులు పాల్గొన్నారు .

వైసీపీ ప్రభుత్వంతోనే విద్యాభివృద్ధికి పెద్దపీట: ఎంపీటీసీ

విశాలాంధ్ర -రాజంపేట: వైయస్సార్సీపి ప్రభుత్వంతోనే విద్యాభివృద్ధికి పెద్దపీట వెయ్యడం జరుగుతుందని మదన గోపాలపురం, కే బోయినపల్లి ఎంపీటీసీ మధుబాబు అన్నారు. బుధవారం ఎంజిపురం గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుపేద విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కొండూరు విశ్వనాథరాజు, సర్పంచ్ పెంచలయ్య, సందీప్ రాజు, బాబు యాదవ్, సాయి యాదవ్, సుదర్శన్ యాదవ్, కుర్ర వెంకటేష్, హెడ్మాస్టర్ చంద్రశేఖర్, ఇంజనీర్ అసిస్టెంట్ తేజ, రాము, భాస్కర్, జయరాం, శివయ్య, ఇంద్ర, హరి, విశ్వనాథ్ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శివపురం, శిద్దవరం గ్రామాల్లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలం శివపురం మరియు శిద్దవరం గ్రామాల సచివాలయంలో ఘనంగా జగనన్న పుట్టిన రోజు వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సర్పంచులు గంగులమ్మ, విజయకుమారి, వైసీపీ సీనియర్ నాయకులు విశ్వనాథరెడ్డి లు పాల్గొని జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నరసింహులు, చంద్ర, రెడ్డెప్పరెడ్డి, అబ్దుల్లా, రమణారెడ్డి, సచివాలయ కార్యదర్శులు శేఖర్, హేమనాథరెడ్డి, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

పీలేరుల ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి స్థానిక పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అధినాయకుడు రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం సంక్షేమ పథకాల సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఏపీడిఎంసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి,జడ్పిటిసి రత్న శేఖర్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా, పీలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గిరిధర్ రెడ్డి(కడప గిరి) అఫు మొహిద్దిన్ శ్రీనాథ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి,షాకీర్,షబ్బీర్,కాలనీ చిన్న, 16వ వార్డు సభ్యులు అభిద్,వైఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నందలూరు :: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా వక్స్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, విద్యార్థులు కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వైసీపీ నాయకులు గుణ యాదవ్, శైల కుమార్, మన్సూర్ పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన టీచ్ టూల్ శిక్షణ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:బోధనా సాధనాల ఆధారంగా తరగతి గది పరిశీలన అనే అంశంపై రాయచోటిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు, సిఅర్పిలకు ఈనెల 12 నుండి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసింది. తరగతిగది బోధనలో ఉపాధ్యాయులకు సహకారం కోసమే టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాస్టర్ ట్రైనర్ మడితాటి నర్సింహారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ శిక్షణలో 41 మంది పాల్గొన్నారని, వీరు టీచ్ టూల్ యాప్ ద్వారా పాఠశాల తరగతి గదులలో జరుగుతున్న బోధన అభ్యసన విధానాన్ని పరిశీలించి మెరుగైన బోధన కోసం సూచనలు చేస్తారని ఆయన తెలియజేశారు.

సంక్షేమ రథసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా మండలంలోని స్థానిక ఎంపీపీ నివాసంలో వైసీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున పాల్గొని సీఎం జగన్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమరసిం హారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షాజహాన్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటరమణ, రమణయ్య, మాజీ సర్పంచులు రామచంద్ర, కొండా ప్రసాద్రెడ్డి, దుర్గయ్య, ఉప సర్పంచ్లు రాజారెడ్డి, రాజబాబు, వైసీపీ మైనార్టీ నాయకులు నన్నేసాబ్, గోర, చాన్బాషా, సాహెబ్, నబి, సెల్వరాజ్, మల్లి, తోటంశెట్టి వరుణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే మనిషి తలరాతను మార్చవచ్చు:కలెక్టర్

- డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి- జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో రాణించేలా విద్యార్థులు ఎదగాలి
- విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మనిషి తలరాతను చదువుతోనే మార్పు సాధ్యమని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం రాయచోటిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తూ పేద విద్యార్థుల చదువుకు మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదివి తల్లిదండ్రులకు మీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పేద విద్యార్థులకు సైతం డిజిటల్ విధానంలో విద్యను అందుబాటులోకి తెస్తూ తరగతి గదులలో చెప్పే పాఠాలను ఇంటికి వెళ్లిన తర్వాత మరింత సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బైజూస్ కంటెంట్తో కూడిన ట్యాబులు విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించేలా సన్నద్ధం చేస్తూ సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా బైజూస్ యాప్ లో పాఠ్యాంశాలను రూపొందించడం జరిగిందని వివరించారు. బైజూస్ యాప్ ద్వారా విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ, కెమిస్ట్రీ, హిస్టరీ, వంటి సబ్జెక్టులలో అభ్యసన సులువుగా ఉండేలా ఈ యాప్ ను రూపొందించారన్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రాయచోటి విద్యార్థులకు 142, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కె.రామాపురం విద్యార్థులకు 33 ట్యాబ్ లు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాఘవరెడ్డి, ఎంఈఓ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు సైరాబాను, పిఆర్ టియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు శ్రీనివాసరాజు, సీఎంఓ కరుణాకర్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న స్మార్ట్ సిటీని సద్వినియోగం చేసుకోండి:మేడా, ఆకేపాటి

విశాలాంధ్ర -రాజంపేట: జగనన్న స్మార్ట్ సిటీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆడ చైర్మన్ గురు మోహన్ ఆధ్వర్యంలో జగనన్న స్మార్ట్ సిటీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్య, మధ్యతరగతి ఒక్కరికి సొంత ఇంటి కల సహకారం చేయాలని లక్ష్యంతో అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేటలో స్మార్ట్ టౌన్షిప్ లేఔట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. దీని ద్వారా తక్కువ ధరకే గృహాలను రిజిస్టర్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ఉంటుంది అన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రాజంపేట అర్బన్ డెవలప్ కింద పాలిటెక్నిక్ కళాశాల వద్ద లే అవుట్లు వేశామన్నారు. దీనిలో మొదటి విడతలో 111 మంది వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లబ్ధిదారులు ఎక్కువైతే లాటరీ ద్వారా ఎంపిక చేయవలసి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, కమిషనర్ జనార్దన్ రెడ్డి, మేనేజర్ శేష పని, టౌన్ ప్లానింగ్ అధికారి ఆసిఫ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు హరినాథ్, మధుసూదన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు : మండల కేంద్రం గాలివీడు-2 సచివాలయంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం వైకాపా నాయకులతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,మైనార్టీ నాయకులు ఖాదర్ మోహిద్దీన్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాట తప్పని,మడమ తిప్పని నేత సీఎం జగన్ మోహన్ రెడ్డి కొనియాడారు.ఈకార్యక్రమంలో తంగాల గోపాల్,సుధాకర్ రెడ్డి,సుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి, పరశురాం,మురళీధర్ రెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

టిబి రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లయన్ అశోక్ రెడ్డి, లయన్ షేక్ మహమ్మద్, లయన్ శ్యామసుందర్ రెడ్డి, రెడ్డి కీర్తి రెడ్డి ఆర్థిక సౌజన్యంతో లక్కిరెడ్డిపల్లి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో టిబి యూనిట్ రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందజేసినట్లు అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 30 మంది టిబి రోగులకు న్యుట్రిషన్ ఫుడ్ అందజేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు ఎనలేని వన్నారు. టిబి రోగులకు దాతల సహకారంతో న్యూట్రిషన్ ఫుడ్ అందజేసినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి.హరీష్ చంద్ర, లయన్ వెంకట చలపతి, నందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, హాస్పిటల్ సూపరిండెంట్ డా.నీలోఫర్ బేగం, డా.సులోచన, డా.శ్రీనివాస రెడ్డి, డా.సుభాషిణి, డా.జీవన్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, టిబి యూనిట్ సూపర్వైజర్ హరి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వాహనాలు వేలం పాట

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్రమ నాటు సారా వివిధ రకాల కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను గురువారం ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణ ముందు వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారిని విన్నీలత తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ఉదయం 10 గంటలలోపు లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్స్టేషన్ నందు హాజరుకావాలని తెలిపారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర -సుందుపల్లె : అన్నమయ్య జిల్లా సుందుపల్లె జననేత ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి వేడుకలను బుధవారం వైకాపా మండల యర్రపురెడ్డి ఆనందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ అజంతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో అత్యధిక మెజారిటీతో గెలిచి, ప్రజాదరణతో పాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు. ప్రతి పేదవానికి స్వంతింటి కల నెరవేర్చాలన్నదే సీఎం లక్ష్యమని అన్నారు. అలాగే రాష్ట్రంలో100శాతం హామీలు నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మొక్కలు నాటిన వైకాపా నాయకులు సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వైకాపా నాయకుడు కృష్ణారెడ్డి చెరువు నీటి సంఘం అధ్యక్షుడు తిరుమలరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ రాజమ్మ, జడ్పిటిసి ఇస్మాయిల్, కో ఆప్షన్ నెంబర్ కలీం భాష పోలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రహీంభాష, వైకాపా జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ, సర్పంచ్ రామ జయ చంద్ర, మాజీ ఎంపీటీసీ చంద్ర నాయక్, బాబురెడ్డి, కరీం భాష, మోహన్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారంలో వైసిపి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ప్రజా సమస్యల పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా రెడ్డివారి పల్లి, నందివాండ్లపల్లి, గ్రామాలలో ఆయన పర్యటించారు. వైసీపీ మూడున్నర సంవత్సరంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లుగా ఉందని అన్ని సమస్యలు ఉన్నాయన్నారు. మారుమూల ప్రాంతాలకు రోడ్లు సరిగా లేవని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టిడిపి హయాంలోనే మారుమల ప్రాంతాలకు రోడ్లు తాగునీరు తలెత్తకుండా చూశామన్నారు. తొందరలో మంచి పరిపాలన వస్తుందని ప్రజలు అధైర్య పడవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాసులు, చెంద్రాయుడు, టిడిపి కార్యకర్తలు వీర నాగిరెడ్డి, చిన్నపేరయ్య, రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజి కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తున్న మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:స్థానిక ప్రజలు కోరిక మెరాకు సుద్దాలవాండ్లపల్లె రోడ్డు మార్గంలో గుంతలతో దెబ్బతిన్న రోడ్లను సొంత నిధులతో మరమ్మత్తులు చేయిస్తానని టీడీపీ నియోజకవర్గ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డు ఆర్చి నుండి సుద్దాలవాండ్ల పల్లెకు పొయ్యి గుంతలమయం అయిన రోడ్డును స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ ప్రాంతంలో నివాసాలు పెరుగుతున్నప్ప టికి మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని స్థానికులు వారి దృష్టికి తీసుకువచ్చారు. చిన్నపాటి వర్షానికే నీటి కుంటలుగా తలపిస్తున్నాయ రన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకొన్న మండిపల్లి ప్రజల సౌకార్యార్థం తమ సొంత నిధులతో దెబ్బతిని గుంతలమయం రోడ్డుకు ముత్రమ్మత్తులు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు.రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే రాబోవు ఎన్నికలలో కచ్చితంగా చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.తమ సమస్యలను విన్నవెంటనే స్పందించి రోడ్డు మారమ్మత్తులు చేయిస్తాని హామీ ఇచ్చిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వారి వెంట రఘురామ రాజు, సి కె రాజు,నాగరాజు, జయరామ రాజు,నాగార్జున, వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రవి, శివారెడ్డి, రాజు,ఆంజనే యులు నాయుడు,సురేష్ నాయుడు,అశోక్ నాయుడు, ఆనంద్, శ్రీను,చిరంజీవి,జయశంకర్,నాగయ్య,మస్తాన్ రెడ్డి, సుబ్బరాజు,శరత్, రెడ్డయ్య నాయుడు, రమేష్ నాయుడు,శివ రామ రాజు, గోవిందు రఘు .చంద్రమౌళి రాజు, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

రియాజ్ను పరామర్శించిన నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్ కుగత మూడు రోజుల క్రితం రొంపిచెర్ల దగ్గర ప్రమాదం జరిగింది. అనంతరం రియాజ్ కు జరిగిన ప్రమాదం పై మాజీ పీలేరు మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకో పోయారు.కిషోర్ కుమార్ రెడ్డి వెంటనే నల్లారి రియాజ్ తో మాట్లాడి యోగ క్షేమాలను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం పిలేరులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆయన జండామాను వీధి నుండి నడక మార్గాన కటువకాలువ వీధికి వెళ్లినల్లారి రియాజ్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన రియాజ్ను చరవాణిలో ప్రతిరోజూ రియాజ్ ఆయురారోగ్యాలపై ఆరా తీస్తూ పలకరింపజేశారు.

మదనపల్లిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం



విశాలాంధ్ర-మదనపల్లి: పట్టణ 19వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మదనపల్లి ఇంచార్జ్ తుమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో వార్డు ఇంచార్జ్ దాదుపర్యవేక్షణలో జరిగింది ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలకు లోకేష్ ఫౌండేషన్ అధ్యక్షులు లతీఫ్ కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ సత్తెనపల్లిలో గత ఆగస్టు నెలలో రెస్టారెంట్లో సెప్టిక్ ట్యాంక్ కడుగుతూ ముగ్గురు మృతి చెందారని అందులో మృతి చెందిన పేద కుటుంబానికి చెందిన మంగమ్మకు అతని కుమారుడు చనిపోగా ప్రభుత్వం నుండి మంజూరైన నష్టపరిహారంలో మంత్రి, మున్సిఫల్ చైర్మెన్లు వాటా అడగడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులందరూ అవినీతిలో కూలిపోయారని తొందరలోనే ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ నవీన్ చౌదరి లక్ష్మన్న దాదు లతీఫ్ అవంతి రెడ్డప్ప విజయ్ కుమార్ దొరసామి ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర -రాజంపేట:అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన కేక్ ను రాజంపేట జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, డీఎఫ్ఓ వివేక్ (ఐఎఫ్ఎస్), నాగమునీశ్వరమ్మ డీఎఫ్ఓ సోషల్ ఫారెస్టు, ఆర్డీఓ కోదండరామిరెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణలు కట్ చేసి విద్యార్థులకు, అధ్యాపకులకు పంచిపెట్టారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ, ఎఐటీఎస్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన బ్లడ్ క్యాంప్ ను ప్రారంభించారు. తదుపరి డీఎఫ్ఓ వివేక్ చెట్లకు మనుషులకు ఉన్న అనుబంధాన్ని క్లుప్తంగా వివరిస్తూ చెట్లువల్ల ఉపయోగాలు గురించి తెలియజేశారు. అనంతరం డీఎఫ్ఓ నాగమునీశ్వరమ్మ విద్యార్థులు చెట్ల గురించి, అడవులకు సంబంధించి అడిగిన సందేహాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం ఆర్డీఓ కోదండరామిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిభిరాన్ని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేశామని విద్యార్థులు 175 యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేటలో బుధవారం ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మాట తప్పని మడమతిప్పని నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి అన్నారుపేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం జగన్ నడిపిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హయూబ్ ఖాన్ జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ రిటైర్డ్ విఆర్ఓ సుబ్బారెడ్డి. సహదేవ రెడ్డి. కాంట్రాక్టర్ రామ సుబ్బారెడ్డి. మధుసూదన్ రెడ్డి. పురుషోత్తం రెడ్డి .ఖతీఫ్ బెగ్ పిఎస్టియు హక్. మహేష్. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పుట్టినరోజున అన్నదానం

విశాలాంధ్ర-చిట్వేలి : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని చిట్వేలి ఉపసర్పంచ్ చౌడవరం. ఉమామహేశ్వరరెడ్డి బుధవారం మానవత సేవాసంస్థ ఆధ్వర్యంలో పేదలకు, యాచకులకు, పారిశుధ్య కార్మికులకు ఆహారపొట్లాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు మునిరావు, కార్యదర్శి సాయిరాం, కోశాధికారి వీరాంజనేయరాజు, ఎంపిపికోఆప్షన్ సభ్యులు అన్సర్భాషా, ప్రధానోపాధ్యాయులు వెంకటే శ్వర్లు, షేక్.ఖాలేష, నసిన్, హాజరత్ రెడ్డి, మణి తదితరులు పాల్గొన్నారు. స్థానిక వైఎస్ఆర్ విగ్రహము వద్ద ఉప సర్పంచ్ ఉమామహేశ్వర రెడ్డి అధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికలలో వైసీపీ సత్తా చాటాలి:సర్పంచ్



విశాలాంధ్ర-పీలేరు: బుధవారం కడప రోడ్డు లోని ఎంఎం ఫంక్షన్ హాల్ నందు పీలేరు మండల వైసీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి వైసిపి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సుపరిపాలన అందించే విధంగా కొనసాగుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికలలో కూడా వైసిపి సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో వైసిపి సత్తా ఏంటో మరో మారు చాటాలని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడిఎంసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, జడ్పిటిసి రత్న శేఖర్ రెడ్డి పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ ,పీలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గిరి ధర్ రెడ్డి, కడప గిరి, అఫు మొహిద్దిన్, శ్రీనాథ రెడ్డి ,ఎంపీటీసీ శ్రీనాథ్ రెడ్డి, జైపాల్ రెడ్డి షాకీర్ ,షబ్బీర్ కాలనీ చిన్న 16వ వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

అఖిల భారత జాతీయ విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులుగా భాస్కరాచారి

విశాలాంధ్ర-మదనపల్లి :అఖిల భారతీయ విశ్వబ్రాహ్మణ సంఘం (విశ్వకర్మ) జాతీయ ఉపాధ్యక్షులుగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ప్రమాణ స్వీకారం చేశారు. వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోకలకత్తా మహా నగరం, హౌరా ప్రాంతంలో మహా వైభవోపేతంగా కార్యక్రమం జరిగింది. జాతీయ అధ్యక్షులు అశ్వని కుమార్ శర్మ చేతులు మీదుగా జాతీయ ఉపాధ్యక్షులు గా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి నియామక పత్రాన్ని అందుకొన్నారు. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ విశ్వబ్రాహ్మణ సంఘం జాతీయ సలహాదారు పాటూరు చిన్మయాచారి, మధ్య ప్రదేశ్ నుండి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ రాజ్ విశ్వకర్మ, జాతీయ యువజన సంఘం అధ్యక్షులు దిలీప్ కుమార్ శర్మ, ఒరిస్సా రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ మహారాణా, ప్రధాన కార్యదర్శి హరిచందు మహారాణా తో పాటు జార?ండ్, హిమాచల్ ప్రదేశ్,కలకత్తా, ఒరిస్సా తో పాటు 11 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. అప్పిన పల్లి భాస్కరాచారి రానున్న ఐదు సంవత్సరాల కాలం పాటు ఈ పదవి లో కొనసాగనున్నారు. అఖిల భారతీయ విశ్వబ్రాహ్మణ సంఘం గత 54 సంవత్సరాలనుండి కొనసాగుతోందిని దేశ వ్యాప్తంగా విశ్వ బ్రాహ్మణులు అందర్నీ ఐక్యంగా సమన్వయం చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతుందని జాతీయ సలహాదారు పాటూరు చిన్మయ చారి వెల్లడించారు. దేశంలోని 29 రాష్ట్రాలలోనూ అఖిల భారతీయ విశ్వబ్రాహ్మణ సంఘం విస్తరించి సేవలం దిస్తుందని వివరించారు. జాతీయ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం పట్ల అప్పినపల్లి భాస్కరాచారికి పలువురికి శుభాకాంక్షలు తెలిపారు. అఖిల భారతీయ విశ్వబ్రాహ్మణ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఆరోగ్య పరిరక్షణకు ఆర్థికంగా వెనుకబడ్డ విశ్వకర్మ కుటుంబాలను అన్ని విధాల ఆదుకునే లక్ష్యంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అఖిల భారతీయ విశ్వబ్రాహ్మణ సంఘం సహకారం తో పేదరికం తో వున్న విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు అండగా ఉండటమే కాకుండా, వారికి ఆరోగ్యం, విద్యా, వైద్యం, ఉపాధి, తో పాటు పేదల వివాహాలకు తమ వంతు సహకారం అందించడం జరుగు తుందన్నారు. మానవ సేవయే మాధవ సేవ అన్న స్ఫూర్తి తో విశ్వబ్రాహ్మణు ల అభివృద్ధి కి కృషి చేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాలతో పాటు రాష్ట్రం నలువైపుల నుండి అప్పినపల్లి భాస్కరాచారికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

నవధాన్యాల పంటల విధానం.. భూమికి సమృద్ధి ఆహారం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : నవధాన్యాల పంటలు సాగు విధానం భూమికి ఎంతో సమృద్ధి ఆహారమని ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర రీసెర్చ్ పర్సన్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం జగన్ జన్మదిన సందర్భంగా దప్పేపల్లి ఆర్‌బికె పరిధిలోని కొండావాండ్ల పల్లెలో బుధవారం రైతు సోమశేఖర్ రెడ్డి ఇంటిలో లీటర్ల జీవామృతాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కడప యోగివేమన యునివర్సిటి గోశాల దగ్గర 15 టన్నుల ఘనజీవామృతం, 2000 లీటర్ల ద్రవ జీవామృతం తయారు చేసి అవసరమైన రైతులకు అందజేస్తున్నామన్నారు. అన్నమయ్య జిల్లా డీపీఎం రమేష్ బాబురావు మాట్లాడుతూ ప్రతి రైతు తమ చుట్టూ దొరికే ప్రకృతిని కషాయాలు ఎరువులు తయారు చేసుకుని పంటలకు సాగు చేసుకోవచ్చున్నారు. రైతు పశువుల పేడ మూత్రం దగ్గరలో ఉన్న వాయిలాకు వీటితో కషాయాలు తయారు చేసుకోవచ్చని రైతులకు సూచించారు. ప్రధానంగా ప్రస్తుత సీజన్లో 20 నుంచి 30 రకాల విత్తనాలతో ఆర్‌డీఎస్ రబీ డ్రై సోయింగ్ విధానంలో భూమిని ఖాళీగా ఉంచకుండా పంట పెట్టితే భూమిలో సారవంతం పెరిగి మన మామిడి తోటలకు ఇతర పంటలకు మంచి పోషకాలు అంది అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఒకే పంట విధానం వలన భూమి నిస్సారం అవుతాదని రైతుకు వివరించారు. ఈ రైతు కూడా ప్రకృతి వ్యవసాయంపై మక్కువతో ఒక గోశాలను నిర్మించుకొని అందులో దేశి ఆవులను పెంచుతూ పేడ మూత్రంతో తనకున్న 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి ప్రకృతి వ్యవసాయానికి వాడుకుంటూ ఎటువంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి సిద్ధంగా కషాయాలు అలాగే ఘన ద్రవ జీవామృతాలు పలు పంటలు విధానంలో పంటలు పండించి అధిక దిగుబడిని పొందుతున్నాడు. ఇలాగే ప్రతి రైతు ఖర్చు తగ్గించుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి వ్యవసాయం చేయాలని డిపిఎం వివరించారు. ఈ కార్యక్రమంలో హరీష్‌రెడ్డి, పిఎం యశోద, మాస్టర్ ట్రైనర్ బి కాంతమ్మ, ఎంఏ సరస్వతి, ఎల్2 గంగిరెడ్డి, చంద్ర మోహన్‌రెడ్డి, నాగార్జున, నాగమణి, లక్ష్మీదేవి, షాహిర్ భాష, ఐసిఆర్‌పిల శివకుమార్, మహేంద్ర, వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను యుద్ధప్రాదికన పూర్తి చేయాలి: కలెక్టర్

- సచివాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ గిరీష పిఎస్
- ఆయుష్మాన్ భారత్ ఈకేవైసీ పూర్తి చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సంబేపల్లి మండలంలోని నాగిరెడ్డిగారిపల్లె, గుట్టపల్లె గ్రామ సచివాలయాలను కలెక్టర్ గిరీష పిఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయా లన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్మాణాలకు సంబంధించి సిమెంటు, స్టీలు, ఇసుక సకాలంలో ఇవ్వడం జరుగుతుందని లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్ల పూర్తి చేసుకునేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఇసుక సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ఉన్నారు. ఎంత మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. రక్తహీనతతో బాధపడే వారందరికీ ఐరన్ టాబ్లెట్లు పౌష్టికాహారం అందేటట్లు చూడాలని సంబంధిత ఏఎన్ఎం కు సూచించారు. బాలింతలు,గర్భిణీ మహిళలలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన భోజనం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనతను పూర్తిగా నివారించి సచివాలయం పరిధిలో ఒక్కరు కూడా అనీమియా బాధితులు లేకుండా ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి స్కూల్ లలో చదివే చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేస్తూ వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలలో ఎలా అమలు అవుతుందని, మెనూప్రకారం సమయానికి భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను కలెక్టర్ వెల్ఫేర్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా పాఠశాలలను తరచూ విజిట్ చేయాలని వారికి సూచించారు. యుద్ధ ప్రాతిపదికన వాలంటీర్ల చేత ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పూర్తి చేయించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కేవైసీ లో రోజురోజుకు పురోగతిని కనిపించాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, గడువు దాటి ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు. మ్యుటేషన్ అర్జీలను రిజెక్ట్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, వైఎస్ఆర్ పింఛన్ కానుక, జగనన్న అమ్మఒడి, రైతు భరోసా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ఎస్ఎల్ఏ

గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. గుట్టపల్లి గ్రామ సచివాలయంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరుపై అక్కడి ప్రజా ప్రతినిధులు, ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,ఆయా గ్రామ సర్పంచ్ లు చిదంబర్ రెడ్డి, ఉదయకుమార్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవీంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ పాల వెంకట్రమణ, తహసిల్దార్ మహేశ్వరిబాయ్, నరసింహులు, సచివాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు

చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి విద్యార్థులకు పిలుపు,

విశాలాంధ్ర-పీలేరు: నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. బుధవారము స్థానిక కోటపల్లి బాలుర హై స్కూల్ ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరపైన ఆధారపడి ఉన్నదని అన్నారు. మొక్కలు పెంపకంతో పర్యావరణాన్ని కాపాడుకుంటూ, వర్షాలు పడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి దశ నుండి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుంటూ, విద్యలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు చలపతి, నరసింహారెడ్డి ,నరేష్ కుమార్, భాస్కర్ రెడ్డి చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు శివశంకర్ సుదర్శన్ ,ఉజ్వల కుమారి, అటవీ శాఖ సిబ్బంది వేణు, మునిస్వామి నాయక్ వెంకటేశ్వర్లు ,రెడ్డి ఆసిఫా బి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నక్షత్రపు తాబేలును అటవీ అధికారులకు అప్పగించిన విద్యార్థులు

విశాలాంధ్ర-పీలేరు: తనకు దొరికిన నక్షత్రపు తాబేలును తల్లిదండ్రులకు తెలిపి అటవీ అధికారులకు అప్పగించిన సంఘటన అన్నమయ్య జిల్లా పీలేరు మండలం జర్నలిస్ట్ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. అటవీ అధికారులు తెలిపిన వివరాల మేరకు జర్నలిస్ట్ కాలనీలో నివాసం ఉంటున్న దివిటీ వార్తా పత్రిక ఎడిటర్ ఎం ప్రభాకర్ రెడ్డి కుమారుడు ఎం గుణాకర్ రెడ్డి, కుమార్తె ఎం మోక్షిత రెడ్డి పీలేరు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. రోజులాగే పాఠశాల నుండి ఇంటికి చేరుకునే క్రమంలో బుధవారం సాయంత్రం దారి మధ్యలో చెరువు కట్ట వద్ద నక్షత్రపు తాబేలు విద్యార్థుల కంటపడింది. విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపి రోడ్డుపై ప్రమాదకర స్థితిలో వెళుతున్న నక్షత్రపు తాబేలును జాగ్రత్తగా తీసుకుని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎఫ్ ఆర్ ఓ రామ్లానాయక్ వెంటనే తన సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పీలేరు అటవీ అధికారులు వచ్చి నక్షత్రపు తాబేలును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పరిసర అటవీ ప్రాంతంలో విడచి పెట్టినట్లు మీడియాకు తెలిపారు. విలువైన నక్షత్రపు తాబేలును తమకు అప్పగించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పీలేరు ఎఫ్ ఆర్ ఓ రామ్లానాయక్, అటవీ సెక్షన్ అధికారి ఎస్.వేణు, బీటు అధికారి పి.వెంకటేశ్వర్లు, డ్రైవర్ బి.హరి, సిబ్బంది ఎం.చంద్ర లు విద్యార్థులను అభినందించారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కురబలకోట:అంగళ్లు సమీపంలోని గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థలలో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన జన్మదిన వేడుకలు పచ్చతోరణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల అధినేత ఎన్. వి. రమణారెడ్డి , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మధుసూదన్ , అంగళ్లు సర్పంచ్ పి. విశ్వనాథ రెడ్డి , తెట్టు సర్పంచ్ ఎం మనోహర్ రెడ్డి , కురబలకోట సర్పంచ్ ఎస్ మనోహర్, కురబలకోట ఈవో శేషగిరి కుమార్ , తెట్టు విలేజ్ సెక్రటరీ నవాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్. వి. రమణా రెడ్డి మన ముఖ్యమంత్రి గారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి ఆయన ప్రవేశపెట్టిన కార్యక్రమాలు గురించి చెప్పి అందులో ఒక్కటైన పచ్చతోరణం కార్యక్రమం ఉద్దేశ్యం 20 కోట్ల మొక్కల నాటడం అని, మనమందరం కలిసి ఈ సంకల్పానికి సహాయపడాలన్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మధుసూదన్ మొక్కలు వాటి ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. తెట్టు సర్పంచ్ ఎన్. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మనము ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటాలని చెప్పారు. మనోహర్ కురబలకోట సర్పంచ్ మాట్లాడుతూ మనం చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి అన్నారు.కురబలకోట ఈవో శేషగిరి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల చేతిలోనే భారతదేశ భవిష్యత్తు ఉందని కాబట్టి మనం పర్యవరణాన్ని కాపాడుకోవాలంటే చెట్లు నాటాలన్నారు. తెట్టు సెక్రటరీ నవాజ్ గారు మాట్లాడుతూ ఈ ఒక్కరోజే కాదు మనం దీన్ని ఒక ఉద్యమం లా తీసుకొని ప్రతి విద్యార్థి తమ ప్రతి పుట్టిన రోజు ఒక చెట్టు నాటాలన్నారు. గోల్డెన్ వ్యాలీ విద్యా సంస్థల డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. డి. శ్రీనివాసులు రెడ్డి, డా. వాసు, డా. మీనాజ్, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రవీన, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రక్తదానం మహా దానమని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన సందర్భంగా రాయచోటి పట్టణం లోని ఏరియా ఆసుపత్రి ఆవరణంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పిలుపుమేరకు, వైఎస్ఆర్ సిపి నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర, ప్రమాదకర పరిస్థితులల్లో రక్తం అవసరమైన వారికి విలువైన రక్తం ఎంతో ఉపక రిస్తుందన్నారు. యువత ఉత్సాహంగా రక్తదానం చేయడం అభినందనీయమ న్నారు. రక్త దానంలో పాల్గొన్న యువకులను, విద్యార్థులును పేరుపేరునా మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి పలకరిస్తూ అభినందనలు తెలిపారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.203 మంది దాతలు రక్తాన్ని దానం చేశారు. పట్టణంలోని సాయి ఇంజనీరింగ్ కళాశాల, ,షిరిడీ సాయి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థి, విద్యార్థినీలు పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి: జగనన్న 50 వ జన్మదిన సందర్భంగా రాయచోటి లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలుకు పేరుపేరునా వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు , ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించడం హర్షణీయమన్నారు.శిబిరాన్ని విజయ వంతం చేసిన నిర్వాహకులకు, వైద్యాధికారులకు, బ్లడ్ బ్యాంకు అధికారులు, సిబ్బందికి పేరుపేరునా శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు

తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్కాన్ సెంటర్స్ తనిఖీ

విశాలాంధ్ర-పీలేరు: ఏ బిడ్డ అయినా ఒకటే అని తెలుసుకొని, అడబిడ్డను రక్షిద్దామని, జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ తెలిపారు.బుధవారం పీలేరు పట్టణము లోని ప్రవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలను అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల బృందం ఆకస్మిక తనిఖీ చేశారు.మౌర్య ఆసుపత్రి,స్టార్ లైట్ ఆసుపత్రి,యస్.కె.ఆర్ ఆసుపత్రి, మాధవి ఆసుపత్రి మొదలగు ప్రవేట్ ఆసుపత్రిల్లో తనిఖీ చేసి అవసరమైన మేరకు చట్టపరమైన చర్యలకు అనుగుణంగా నిర్వహిస్తున్నది1, లేనిది పరిశీలించి ఆసుపత్రి యాజ మాన్యానికి, వైద్యాధి కారులకు, పారమెడికల్ సిబ్బందికి స్కానింగ్ విధుల నిర్వహణలో నిబంధన ఉల్లం ఘించినచో, చట్టం, అందులోని అంశాలు,నిబంధనలు,రూల్స్, మొదలగు అంశాలు తెలియ జేశారు.రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ను, నిబంధన అంశాలను స్కాన్ సెంటర్ రిసెప్షన్ కౌంటర్ నందు అందరికి కనిపించునట్లు ఉంచాలని,స్కానింగ్ కేంద్రం వారు రికార్డ్స్, రిపోర్ట్స్ శాస్త్రీయంగా పూరించాలని ,"భేటీ బచావో- భేటీ పడావో " నినాదానికి అందరమూ అంకితం అవుతూ, లింగనిర్ధారణ చట్ట రీత్యా నేరం ,అంశాని పాటించాలని వైద్యాధికారులు డాక్టర్ శైలజా హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారిని దేవశిరోమని,డాక్టర్ చంద్రశేఖర్ నాయక్,డాక్టర్ సతీష్ కుమార్ , టి.బి. పర్యవేక్షకులు మోహన్,పవన్ కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్

వీరబల్లి పవర్ ప్రాజెక్ట్ తో ప్రజలకు భారమే..రైతులకు నష్టమే

- టీడీపీ సీనియర్ నేత చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: వీరబల్లి పవర్ ప్రాజెక్ట్ తో ప్రజలకు భారమే. రైతులకు నష్టమే అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. బుధవారం చమర్తి జగన్మోహన్ రాజు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరబల్లి మండలంలో 1.170 టీఎంసీల నీటిని మాండవ్య నది నుంచి తీసుకొని ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ12,787 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వంకు ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించిందన్నారు. మాండవ్య నది ఒడ్డున ఒకటి, పాల కొండపైన మరొక రిజర్వాయర్ నిర్మించడం ద్వారా నీటిని పంపింగ్ చేసే క్రమంలో సైక్లింగ్ ప్రక్రియ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విద్యుత్ ఉత్పత్తి సమయంలో కనీసం 20 శాతం నీరు ఆవిరి అయిపోతుంది అన్నారు. 20 శాతం నీటిని కూడా తిరిగి మాండవ్య నది నుంచి తీసుకుంటారని పేర్కొన్నారు. దీనివల్ల మాండవ్య నదిలో అందుబాటులో ఉన్న నీరు ఈ పవర్ ప్రాజెక్టుకి సరిపోతుందని అన్నారు. అందుబాటులో ఉన్న నీరంతా ప్రాజెక్టుకే ఉపయోగిస్తే ప్రజల అవసరాలకు, రైతుల పొలాలకు నీటిని ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. అసలు మాండవ్య నదిలో నీటితలభ్యత ఎంత ? వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు నదిలో నీటి లభ్యత లేకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఏది ఏమైనా అంతిమంగా ఒక ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు కానీ, ప్రభుత్వానికి కానీ ఉపయోగం ఉంటే పర్వాలేదు. అలాంటి పరిస్థితి ప్రాజెక్ట్ రిపోర్ట్ లో కనిపించడం లేదు. విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు అమ్ముకునేందుకు ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు .కొందరు ప్రభుత్వ పెద్దలకు స్వప్రయోజనం చేకూరుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ప్రజావ్యతిరేక ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర వ్యతిరేకత ప్రజల నుంచి ఉంటుందని తెలుసుకోవాలని హెచ్చరించారు .ఈ ప్రాజెక్టు వల్ల అటవీ సంపదకు ప్రధానంగా ప్రపంచంలోనే అరుదైన సంపద ఎర్రచందనానికి ప్రమాదం వాటిల్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండవ రిజర్వాయర్ నిర్మించే పాలకొండ లోని అటవీ ప్రాంతంలో యనమల చెరువు ,బావులు ఉన్నాయి. తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడితే తప్ప ఈ చెరువు, బావులు ఎండిపోవ నీ తాజాగా ఈ ప్రాజెక్టు నిర్మించడం వల్ల అడవుల్లోని వన్య మృగాలకు నీటి సమస్య కూడా తలెత్తుతుందన్నారు ఎందుకంటే ఈ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి 540 హెక్టార్ల రిజర్వు ఫారెస్టు పరిధిలోని భూములు అవసరం అవుతాయని ప్రాజెక్ట్ రిపోర్ట్ లో పేర్కొన్నారు. దీనివల్ల స్మగ్లర్లకు ప్రయోజనం చేకూరే ప్రమాదం ఉంది. అలాగే రైతుల నుంచి మరో 700 ఎకరాల భూములు అవసరమని ప్రాజెక్టు రిపోర్టులో పేర్కొని ఉన్నారు. రైతుల సమ్మతి మేరకే భూములను సేకరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ జోక్యం ఉండకూడదు అన్నారు. ప్రైవేట్ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవాలని ప్రశ్నించారు. ప్రజా ప్రయోజనాలకు ఏ మాత్రం విఘాతం కలిగినా,రైతులకు అన్యాయం జరిగినా న్యాయపోరాటం చేస్తానని ఈసందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు పరిశీలిస్తే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ద్వారా రాష్ట్ర అవసరాలకు మించి ఉత్పత్తి జరుగుతుంది. అటువంటప్పుడు వీరబల్లి ప్రాజెక్టు వ్యాపార ప్రయోజనాల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని పేర్కొన్నారు. పర్యావరణం దెబ్బతినడంతో పాటు రైతాంగానికి కూడా నష్టం జరుగుతుందన్నారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పవర్ ప్రాజెక్టు పై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

ప్రాచీన, వారసత్వ సంపద ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి చర్యలు

- మెగా టూరిజం అడ్వెంచర్ ఫెస్టివల్ నిర్వహణకు ప్రతిపాదనలు సమర్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జిల్లాలో ప్రాచీన, వారసత్వ సంపద ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీష పిఎస్ పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పర్యాటక మండలి సభ్యులతో కలెక్టర్ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పర్యాటకం పెంపొందించడానికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో గల ప్రాచీన వారసత్వ సంపద విశేషలను ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నారు. ఈ మేరకు జిల్లాలోని రైల్వేకోడూ రు కుక్కల దొడ్డి వద్ద వే సైడ్ అమ్యూనిటీస్ ఏర్పాటు, ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లె సమీపంలో నూతనంగా ప్రతిపాదించిన జాతీయ రహదారి వద్ద కన్వెన్షన్ సెంటర్, వే సైడ్ అమెనిటీస్, పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు మార్గం లో ఉన్న ధోబి ఘాట్ వద్ద వే సైడ్ అమెనిటీస్, అదే మండలం ఎర్రగుంటపల్లి వద్ద అమ్యూజ్మెంట్ పార్కు, మదనపల్లెలో జాతీయ రహదారి పక్కన పర్యాటక హోటల్ ఏర్పాటుకు స్థల కేటాయింపుల నిమిత్తం తగిన ప్రతిపాదనలు రూపొందించాలని రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులకు సూచించారు. హార్స్లీ హిల్స్ లో మెరుగైన పర్యాటక వసతులను కల్పిస్తూ.. పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రవేశం నుంచి హార్సిలీ హిల్స్ పైకి ట్రెక్కింగ్, అడ్వెంచర్స్ స్పోర్ట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని మల్లయ్య కొండను పర్యాటపరంగా అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 'అన్నమయ్య దర్శిని యాత్ర' పేరుతో రాయచోటి నుంచి రెడ్డమ్మ తల్లి ఆలయం, గుర్రంకొండ, తరిగొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, హార్సిలీ హిల్స్ లకు ఒక పర్యాటక యాత్రను, అలాగే రాయచోటి నుంచి అత్తిరాల, తాళ్లపాక, నందలూరు, బౌద్ధ క్షేత్రం, ఒంటిమిట్టలకు మరొక యాత్ర దర్శిని పర్యాటకాన్ని ఏర్పాటు చేసేలా పర్యాటకశాఖ, ఆర్టీసీ లు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో మదనపల్లె, రాయచోటి, రాజంపేట, పీలేరు, రైల్వే కోడూరు పట్టణాలలో ఉన్న హోటల్స్, రెస్టారెంట్లు, ట్రావెల్ ఏజెంట్ల వివరాలను ఆన్ లైన్ ద్వారా టూరిజం ట్రేడ్ రిజిస్ట్రేషన్ చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు, పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ రావు పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాదు, జిల్లా టూరిజం అధికారి ఎం నాగభూషణం, రాయచోటి, రాజంపేట ఆర్డీవోలు రంగస్వామి, కోదండరామిరెడ్డి, ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ గిరిధర్ రెడ్డి, జిల్లా ఎండోమెంట్ అధికారి విశ్వనాథ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి భరత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం జగదీష్, జిల్లా పర్యాటక మండలి సభ్యులు కొత్తిమీర ప్రసాదు, షేక్ షాకీర్, పాల్గొన్నారు.